

తుపాన్ సాయం అందజేయాలి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

మిచౌంగ్ తుఫాను సాయంపై మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి చర్చించారు. శనివారం నెల్లూరు జిల్లా జెడ్‌పి సమావేశ మందిరంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రంగారెడ్డి పాల్గొన్నారు. జెడ్‌పి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్‌లతో రంగారెడ్డి చర్చించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అందాల్సిన తుఫాను సాయంను తక్షణమే విడుదల చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చేపట్టాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జెసికి సూచించారు.

చివరి సమావేశం..చప్పగా..!

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చివరది చప్పగా సాగింది. శనివారం జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షత జరిగిన సమావేశానికి ఒక్క ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎ హాజరుకాలేదు. జిల్లాలో ప్రస్తుతం తుపాన్ మిగిల్చిన కష్టాన్ని తలుచుకొని రైతులు గోడో మంటున్నారు. రోడ్లు, డ్రైనేజీ, భవనాలు ఎక్కడికక్కడే నిధుల్లేక చీలిపోయాయి. ప్రాజెక్టుల్లో నీరు లేక, పంట సాగుచేయాలా వద్దా అనే అనుమానంతో ఆందోళన ఇలాంటి సమస్యలపై సభలో ప్రస్తావన చేస్తారని భావించారు. జెడ్‌పిటిసి, ఎంపిపి అందరూ అధికారపార్టీ నేతలే కావడంతో అంతా బాగు అనుకుంటూ సమావేశం ముగించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఇదే చివరి జెడ్‌పి సమావేశం కానుంది. ఫిబ్రవరిలో నోటిపికేషన్ వస్తుందని చెబుతోన్న వేళ ఎవరూ దీనిని పట్టించు కోలేదు..

-ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎలు డుమ్మా
-ప్రధాన సమస్యలు ఊసేలేదు
-తూతూ మంత్రంగా జెడ్‌పి సమావేశం

జెడ్‌పి సమావేశంలో ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎల లేకుండా ఖాళీగా ఉన్న కుర్చీలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది. స్థానికంగా ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి చర్చించి, పరిష్కార మార్గం చూస్తారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జెడ్‌పి సమావేశం తూతూ మంత్రంగా సాగుతోంది. జెడ్‌పిటిసి, ఎంపిపిలందరూ అధికారపార్టీ నేతలే కావడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడ లేదు. ఇటీవల వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరి ఎంఎల్‌ఎలు అధికారపార్టీని వీడి, ప్రతిపక్షంలోకి రావడంతో ప్రజా సమస్యలు చర్చకు వచ్చాయి. ఐఎబి సమావేశంలో ప్రభుత్వ తీరును ఎంఎల్‌ఎలు ఎండగట్టారు. శనివారం జరిగిన సమావేశంలో ఎంపి, ఎంఎల్‌ఎలు, తమ సమస్యలు సభలో ప్రస్తావిస్తారని భావించారు. ఒక్క ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎ సమావేశానికి హాజరుకాలేదు. ఇటీవల తుపాన్ కారణంగా రైతులు పెద్ద ఎత్తున దెబ్బతిన్నారు. పంట నష్టంతోపాటు, ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అనేక మంది రైతులకు, ప్రజలకు పరిహారం అందలేదు. నెల్లూరు జిల్లా నుంచి ఒక్కరంటే ఒక్కరు ప్రస్తావించలేదు. తిరుపతి జిల్లాలోని కోట, వాకాడు, నాయుడుపేట .జెడ్‌పిటిసి సభ్యులు మాత్రం ప్రజలకు, రైతులకు పరిహారం ఇవ్వలేదని తెలిపారు. కొందరు తమ ప్రాంతానికి రోడ్లు లేవని, ఇరిగేషన్ పనులు జరగడం లేదని, పిహెచ్‌సి భవనాలు లేవని నిర్మాణం నిలిచిపోయిందని వాపోయారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపేశారు. ఈ విషయం చెప్పకుండా పనులు జరగడం లేదని చెప్పడం అందరినీ విస్మయానికి గురిచేసింది. నెల్లూరు జిల్లాలో సాగునీరు లేక, రైతుల నారు, నారుమళ్ల దెబ్బతిని, తుపాన్‌లో నష్టపోయిన రైతులకు పరిహారం అందక అనేక సమస్య లుంటే ఒక్కరు కూడా ప్రస్తావించలేదు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సమావేశం సాగినా చప్పగా, తూతూ మంత్రంగా నడిచింది.

ఇదే చివర సమావేశం..!

జెడ్‌పి సమావేశం చివర కొందరు సభ్యులు మాట్లాడారు. ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ రానుందని తెలిసింది. చివరి సమావేశానికి కొందరు సభ్యులు డుమ్మా కొట్టారు. జెడ్‌పిటిసి, ఎంపిపితోపాటు, ఎంపి. ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎలను ప్రజలు తమ ప్రతినిధిగా భావిస్తారు. తమ సమస్యలను సమావేశాల్లో చర్చించి, పరిష్కరిస్తారని ఆశపడుతున్నారు. మొదటిసారి ప్రజల ఆశలు నీరుగాయి. ప్రతిపక్షపార్టీ సభ్యులు ఎవరూ లేకపోవడంతో నాలుగన్నర సంవత్సరాల్లో ఒక్క సమస్య సభలో ప్రస్తావించలేదు. తమ బిల్లులు, ప్రభుత్వానికి భజన చేయడం తప్ప, తమ ప్రాంతంలో ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు, పరిష్కారం చూపండని అడిగే ప్రజా ప్రతినిధి లేకపోయారు. చివరి సమావేశం కూడా తూతూ మంత్రంగా ముగిసింది. జెడ్‌పి చరిత్రలో ఇంతటి బలహీనమైన, అసమర్ధ ప్రజా ప్రతినిధులను ఇప్పటి వరకు చూడలేదని కొందరు ప్రజా ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంగన్ వాడీలకు జీతాలు పెంచలేమని చెప్పడం సిగ్గుచేటు

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి - కొనసాగుతున్న సమ్మె

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచడం సాధ్యం కాదని ప్రకటించడం సిగ్గుచేటని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం నగరంలో అంగన్‌వాడీలు తమ నోటికి నల్లరిబ్బన్ కట్టుకొని నిరసన ప్రదర్శన చేట్టాపరు. ఈ నిరసన ప్రదర్శన నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం నుంచి ఆర్‌టిసి ప్రధాన బస్టాండ్ వరకు వర్షపు చిరు జల్లుల్లో సాగింది. ఈ ప్రదర్శనలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో అంగన్‌వాడీలందరికీ అనేక హామీలు ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా హామీలను అమలు చేయలేదన్నారు. చివరకు విధిలేని పరిస్థితుల్లో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె బాట పట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించాల్సిన ప్రభుత్వం ఆ పనిచేయకుండా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరుల చేత పని చేయించుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. నిరసన ప్రదర్శన అనంతరం ప్రజా సంఘాల కార్యకర్తలు నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడి కార్యాలయం వద్దకు చేరుకొని నిరవధిక సమ్మె శిబిరాన్ని చేరుకున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి రెహానా బేగం, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్, దామోదర్‌రెడ్డి, ఎస్.అంకయ్య, , జమ్ముల శ్రీనివాసులు, అంగన్‌వాడీ నాయకులు కామాక్షమ్మ, రజని, రమాదేవి ఉన్నారు.

ఐద్వా సంఘీభావం

అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె విరమించే ప్రసక్తే లేదని, వారు చేస్తున్న ఆందోళనకు ఐద్వా సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పేర్కొన్నారు. శనివారం నగరానికి వచ్చిన ఆమె అంగన్‌వాడీలకు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన స్థానిక బాలాజీనగర్ ప్రాంతంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి పూలే దంపతుల విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ మాట్లాడారు. ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు షేక్. మస్తాన్ బి.టి.శివకుమారి రూరల్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ షాహినావేగం ఈశ్వర్ లక్ష్మి సిటీ అధ్యక్ష కార్యదర్శులు కే పద్మ ఎన్వి సుబ్బమ్మ జిల్లా కమిటీ సభ్యులు కోరికల విజయమ్మ కే లక్ష్మి బి నాగమ్మ పాల్గొన్నారు.

'ప్రకాశం' ఎన్‌సిసి విద్యార్థికి అరుదైన అవకాశం

కందుకూరు : భారత సైనికులకు శిక్షణ ఇచ్చే ఇండియన్ మిలటరీ అకాడమీలో (ఐయంఎ) శిక్షణ పొందేందుకు ప్రకాశం ఎన్‌సిసి విద్యార్థి సునీల్ కుమార్‌కు అవకాశం దక్కింది. డెహ్రాడూన్ లో ఏర్పాటు చేసిన ఇండియన్ మిలటరీ అకాడమీ దేశంలో ఆర్మ్డ్ ఫోర్సెస్ అధికారులకు శిక్షణ ఇచ్చే అకాడమీలలో ఒకటి. డైరెక్ట్ జనరల్ (డిజి) ఎన్.సి.సి వారు ప్రతి ఏటా నిర్వహించే ఇండియన్ మిలటరీ అకాడమీ (ఐయంఎ) అటాచ్ మెంట్ క్యాంపు ను ఎన్.సి.సి క్యాడెట్స్ కు నిర్వహించును. ఇది కేవలం డైరెక్టరేట్‌లోని ఉత్తమ ఎన్.సి.సి క్యాడెట్స్ కు మాత్రమే ఈ ఇండియన్ మిలటరీ అకాడమి (ఐయంఎ)అటాచ్ మెంట్ క్యాంపునకు అర్హులు. ఇందులో భాగంగా 34(ఎ)బి.ఎన్. ఎన్.సి.సి అండర్ ఉన్న కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ అండర్ లో ఉన్న 185ఎన్.సి.సి క్యాడెట్ జూనియర్ అండర్ ఆఫీసర్ డి.సునీల్ కుమార్ ఈ నెల 17 నుండి 28-12-2023 వరకు ఉత్తరా ఖండ్ , డెహ్రాడూన్ లో జరుగుతున్న ఇండియన్ మిలిటరీ అకాడమీ అటాచ్ మెంట్ క్యాంపు ఎంపికయ్యారు. ప్రకాశం ఎన్.సి.సి నిర్వాహకులు ఎస్.ఎం.మీరావలి, ఎన్.సి.సి ఆఫీసర్ హిమాన్ షా, సంతోష్ హర్ష వ్యక్తం చేశారు.కరస్పాండెంట్ కంచర్ల రామయ్య డి.సునీల్ కుమార్ ని అభినందించారు.

సునీల్ కుమార్

'ప్రకాశం' విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-కందుకూరు :పాలిటెక్నిక్(డిప్లమో) విద్యార్థులకు జిల్లాస్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో ప్రకాశం డిప్లమో విద్యార్థులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ వి.హరిబాబు వెల్లడించారు. రెండో సంవత్సరం డిప్లమో విద్యార్థి లక్ష్మీ వరప్రసాద్ 400 మీటర్ల రన్నింగ్ లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. ట్రిపుల్ జంప్ విభాగంలో ఓ.మణి ప్రథమ స్థానంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడని హరిబాబు వివరించారు. బ్యాడ్మింటన్‌లో పి.విజయ్ కుమార్ టీమ్ జిల్లాస్థాయిలో ద్వితీయ స్థాయి బహు మతిని ప్రకాశం విద్యార్థులు దక్కించుకోవడం హర్షదాయకమన్నారు. 1500 మీటర్ల పరుగు పందెంలో ఫస్ట్‌యర్ డిప్లమో విద్యార్థి కె దేవేందర్ తతీయ బహుమతిని గెలుచు కున్నా రన్నార. జిల్లా స్థాయి పోటీలలో తమ విద్యార్థులకు దక్కిన తొలి అవకాశంలోనే పలు బహు మతులను గెలుచుకోవడం కళాశాల అకడమిక్ ఇన్‌ఛార్జి ఎస్.ఎం.మీరావలి, డిప్లమా పర్య వేక్షకులు గురు శేషు,రజిని,పి.డి. సుబ్రహ్మణ్యం హర్ష వ్యక్తం చేశారు. సిబ్బందని కరస్పా ండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కె విజయ్ శ్రీనివాస్ అభినందించారు.

'యువగళం' ముగింపు సభను జయప్రదం చేయండి : టిడిపి

కందుకూరు :ఈనెల 20న విజయనగరం జిల్లాలో జరగున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా జరగనున్న యువగళం - నవశకం పేర నిర్వహించనున్న బారీ భహిరంగ సభను విజయ ంవంతం చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన ఇక్కడ మాట్లాడారు. యువ గళం పాదయాత్ర ముగింపు సభకు టిడిపి నాయకులు, అభిమానులు, తెలుగు యువత, భారీగా తరలివెళ్లాలని సూచించారు.

శ్రీనివాసరావుకు ఉత్తమ పారిశ్రామిక వేత్త అవార్డు

గుడ్లూరు :ఉత్తమ అవుట్ స్టాండింగ్ పారిశ్రామికవేత్త అవార్డును కోస్టల్ డ్రగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చెన్నారెడ్డి శ్రీనివాసరావు అందుకున్నారు, శుక్రవారం దేశవ్యాప్త అవార్డు ప్రదానోత్సవంలో కోయంబత్తూర్‌లో జరిగింది. కౌన్సిల్ ఆఫ్ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అండ్ - ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడేళ్ల కిందట ప్రారంభించిన కోస్టల్ డ్రగ్స్ ఫార్మ (మెడిసిన్ రా పౌడర్ తయారీ) వారు ఉత్తమ ప్రగతి సాధించారు. ఎపి నుంచి కోస్టల్ డ్రగ్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ తమ వ్యాపారాన్ని అత్యుత్తమ స్థాయికి తీసుకువెళ్లిన శ్రీనివాసరావు ఈ అవార్డుకి ఎంపికయ్యారు యువ ఉత్తమ పారిశ్రామికవేత్తగా ఈ అవార్డు తనకు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డు ఇచ్చిన నూతనోత్తేజంతో రాబోవు కాలంలో మరింత ముందుకు తీసుకెళ్లి పరిశ్రమ అభివద్ధి పథంలో నడిపిస్తామని అవార్డు గ్రహీత కోస్టల్ డ్రగ్స్ డైరెక్టర్ చెన్నారెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. యువ పారిశ్రామికవేత్త అవార్డు అందుకున్న తమ కోస్టల్ డ్రగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ను సహచర మేనేజింగ్ డైరెక్టర్లు చెన్నుపాటి శ్రీనివాసరావు కందుల ప్రభు కిరణ్ అభినందించారు.

తుపాన్ సాయం అందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :ఇటీవల జిల్లాలో మిచౌంగ్ తుపాన్ సందర్భంగా కురిసిన భారీ వర్షాల కారణంగా రూరల్ మండలంలో 18 పంచాయతీలలో పనులు కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి తుపాన్ సహాయాన్ని అందించాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది.శనివారం సిపిఎం రూరల్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్, జానా లక్ష్మీ ప్రసాద్, బాలు ఆదిశేషయ్య, అచ్చి అనంతయ్య,పెరత్తూరు. నాగరాజు పల్లవరపు దయాకరు, మన్నవరం కష్ణయ్య ఉన్నారు.

ఉన్నత విద్య విధ్వంసం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం యూనివర్సిటీ విద్యను విధ్వంసం చేశాయని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ టి. సత్యనారాయణ విమర్శించారు. నగరంలో జరుగుతున్న పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలలో రెండవ రోజు (శనివారం) జరిగిన విద్యాగోష్టిలో "లౌకిక, ప్రజాస్వామిక విలువల పరిరక్షణ - విద్యార్థుల కర్తవ్యాలు" అనే అంశంపై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 1100 యూని వర్సిటీలుంటే సగం ప్రయివేటు, డీమ్డ్ యూనివర్సిటీలేనన్నారు. ఉన్నత విద్యారంగం వ్యాపారమయమైందన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలు వేలాది ప్రొఫెసర్ పోస్టులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరతతోనడుస్తున్నాయన్నారు. పిడిఎస్‌యు జెండాను పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు గనిరాజు ఆవిష్కరించారు. రాష్ట్ర మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు బి. శ్రీనివాసరావు మాట్లాడారు. పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు.

శనగ విత్తనాలు పంపిణీ

కందుకూరు : కందుకూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం లో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న శనగ పంట కు ప్రత్యామ్నాయంగా 80శాతం రాయితీతో, మహాదేవపురం, పలుకూరు, కొండికందుకూరు, కందుకూరు గ్రామాల రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇంటూరి సుశీల , జడ్‌పిటిసి సభ్యులు టి అనసూర్య శనగ విత్తనాలు పంపిణీ చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ముత్తుకూరు :ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కనాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ సంజయ్ పిలుపునిచ్చారు. శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ,గంగా సతీష్, సిహెచ్ శ్రీనివాసులు, జై లాల్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్, వివిధ విభాగాల హెచ్ఒడి ఉన్నారు.

ఆరోగ్యశ్రీతో ప్రజలకు భరోసా..!

రూ.11,867 కోట్లు ఖర్చుచేశాం - జడ్‌పి సమావేశంలో మంత్రి కాకాణి

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఆరోగ్య శ్రీ పథకంతో ప్రజలకు భరోసా ఇచ్చామని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జడ్‌పి సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం కింద గతంలో 1057 వ్యాధులకు మాత్రమే చికిత్స ఉండగా, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వానికి 3257కి పెంచారన్నారు. గతంలో 748 నెట్‌వర్క్ ఆసుపత్రులుంటే, ప్రస్తుతం 2309 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలందిస్తున్నా యన్నారు. ఒక్కో కుటుంబం ఏడాదికి రూ 25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం క్రింద చికిత్స చేయించు కోవచ్చునన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో ఆరోగ్య శ్రీకి రూ 5171 ఖర్చుపెడితే తమ ప్రభుత్వం రూ 11867 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు. ఇంచార్జీ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, , డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, ఎపిఎంఐపి పీడీ లు సాంబశివా రెడ్డి, వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, పశు సంవర్ధక శాఖ జేడి మహేశ్వరుడు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి హేన సుజన, డిపిఓ సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సత్య వాణి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి., ఆర్ డబ్ల్యూఎస్., ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ లు కష్ణమోహన్, గంగాధర్, రంగవర ప్రసాద్, జిల్లా జౌళిశాఖ ఎడి ఆనంద కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి : ఎంపిపి

లింగసముద్రం :ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కరానికి అధికారులు కృషి చేస్తూ ,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని మండలాభివృద్ధికి సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. శాఖల వారిగా అధికారులు వివరాలను తెలిపారు. చినపవని పంచాయతీ పరిధిలోని ఎస్‌టి కాలనీలో నాడు- నేడు పనులు నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం పట్ల సర్పంచ్ దామా సీతారామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిలిచిన పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ఎంఇఒని ప్రశ్నించారు. త్వరిగతిన పనులు పూర్తి చేసేలా చూడాలని, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ విషయం ఉన్నతాధికారలు దృష్టిలో ఉందని, త్వరలోనే పనులు పూర్తి చేసేలా చూస్తామని ఎంఇఒ చెప్పారు. యర్రారెడ్డిపాలెంలోనూ నాడు- నేడు పనులు నిలిచిపోయయాని సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున తెలిపారు. సమావేశాలల్లో ఎప్పుడు చెప్పిన వాటి గురించే చెబుతున్నారని కొత్తవి చెప్పాలని విశ్వరాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు కోరారు. కొత్త రేషన్ కార్డులు కావాల్సిన వారు ధరఖాస్తు చేసు కోవాలని, ప్రజాప్రతినిధుల గ్రామాల్లో అవగాహన కల్పించాలని తహశీల్దార్ టి.ప్రసాద్ చెప్పారు. ఇంరా పలువురు సభ్యులు మాట్లాడారు. ఎంపిడిఓ శేషుబాబు, ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎంఇఒను ప్రశ్నిస్తున్న సర్పంచ్ సీతారామయ్య

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని 24వ వార్డు వెంకటేశ్వర నగర్, గుండంకట్ట ప్రాంతాల్లో ప్రచారం చేశారు. టిడిపి మినీ మ్యానిఫెస్టోపై కరపత్రాలు పంచుతూ, ఇంటింటి ప్రచారం చేశారు. స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధానకార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డుఅధ్యక్షుడు మధిర మధు, వార్డు నాయకులు లంకేనపల్లి బాలబ్రహ్మాచారి, శ్రీపతి మురళీకష్ణ,షేక్ బాజీ, మాధవరం సుబ్బయ్య ఉన్నారు.

మాచవరం పిహెచ్‌సిలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు :మండల పరిధిలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ కంట్రోల్ కన్సల్టెంట్ డాక్టర్ టి. నీరద , మైక్రోబయాలజిస్ట్ కసుకుర్తి సందీప్ సెంట్రల్ టీం తనిఖీ చేశారు. ఓపి విభాగం మొదలుకొని స్టాఫ్ నర్స్ గది, ల్యాబ్ టెస్టింగ్ గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. . కందుకూరు ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ యం ప్రియంవద , డాక్టర్ ఎస్ డి జువేరియా భాను, డాక్టర్ సిహెచ్ రాకేష్ , సిహెచ్ఓ బి అనురాధ ఉన్నారు.

మద్యపాన నిషేధంపై మాట తప్పిన సిఎం : ఐద్వా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మద్యపానం నిషేధంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి విమర్శించారు. నరుకూరు సెంటర్ సమీపంలో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్‌లో ఉన్న సాయి బాలాజీ గోల్డెన్ సిటీ వెంచర్‌లో బ్రాందీ షాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు రమాదేవి శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఐద్వా నాయకులు మస్తాన్ బి, శివ కుమారి, తోటపల్లి గూడూరు మండల సీపీఎం కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు నాయకులు రాజా, నాసిన పరసురామయ్య, స్థానికులు వాసుదేవరావు, ఉమాదేవి, శాంతి, సుభాషిణి ఉన్నారు.

మాట్లాడుతున్న డి రమాదేవి

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి : సిఐటియు

ఉలవపాడు : అంగన్‌వాడీల సమ్మె ఐదో రోజుకు చేరింది. శనివారం ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల కళ్లకు గంతల కట్టుకొని నల్ల చీరలు ధరించి రాష్ట్ర ప్రభుత్వ చర్యలను నిరసించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు, పట్టింపులకు పోకుండా అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షురాలు వాకా.లతా రెడ్డి ప్రాజెక్టు సెక్టార్ లీడర్లు ఎస్.కె పద్మజ, బీ.మార్తమ్మ ,సిహెచ్ పద్మజ ,పర్రె తిరుపతమ్మ, కష్ణకుమారి ,ప్రసన్న, కామాక్షి, పద్మ ,డి రమాదేవి .పొంతగాని రమణ తదితరులు పాల్గొన్నారుఅంగన్‌వాడీలు ఆట పాటలతో ధర్నా శిబిరంలో ఆకట్టుకున్నారు. కోలాటం ప్రదర్శించారు. శైలజ, డి వరలక్ష్మి, సిహెచ్ కోటేశ్వరి కసుకుర్తి కోటేశ్వరి, శివలీల, మాంచాలి, శ్రీదేవి తదితరులు కళారూపాలను ప్రదర్శించారు.

ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతికి సంతాపం

అంగన్‌వాడీ శిబిరంలో పాల్గొని వారికి సంఘీభావం తెలపి మరొక శిబిరంలోకి వెళ్తున్న సందర్భంగా ప్రమాదానికి గురై మృతిచెందిన గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి మతి సంతాపం తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ షాబ్జి మృతి కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీరని లోటని అన్నారు. ఇందిరావతి, పద్మజ లతా రెడ్డి పద్మజ ప్రవీణ గీత అమీరున్నీసా ఉన్నారు.

కందుకూరు : అంగన్‌వాడీల సమ్మె శనివారం కొనసాగింది. కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షులు కే రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ప్రాజెక్టు సీఐటీయూ గౌరవాధ్యక్షులు గౌస్ మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ షాబ్జికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి ఎస్కె రహమ తున్నీసా ఎస్ సరస్వతి, ప్రభావతి, అనురాధ, సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు



కలువాయి :కలవాయి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. శనివారం మానవ హారం నిర్వహించారు. లక్ష్మీ ఆదిలక్ష్మి రవణమ్మ అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

'టిఆర్‌ఆర్' కళాశాలకు అవార్డు

ప్రజాశక్తి-కందుకూరు :కమిషనరేట్ , కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ 2022-2023 విద్యా సంవత్సరానికి గాను అత్యున్నత ప్రతిభ కనబరిచిన కళాశాలకు కొన్ని విభాగాలలో రాష్ట్రస్థాయి బహుమతులు అందజేశారు. ఈ నేపథ్యంలో కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండు విభాగాలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రథమ బహుమతుల్ని కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్, రెడ్ రిబ్బన్ క్లబ్, మహిళా సాధికారిక కేంద్రం ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టామని-వాటికి గుర్తింపుగానే ఈ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో అంకితభావంతో పనిచేసిన అధ్యాపకులను బోధ నేతర సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు.

జాతీయస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆలూరు అలేఖ్య జొన్నవాడ వాస వి బీహార్ రాజధాని పాటాలో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు హై స్కూలు పి ఈ టి మాల్యాద్రి శనివారం తెలిపారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో నరసరావుపేట లో జరిగిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో 100 మీటర్ల హర్డిల్స్ హేమర్త్రోలు గోల్డ్ మెడలు సాధించిన ఆలూరి అలేఖ్య జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడంతో హై స్కూల్ హెచ్ఎం రామ్మోహన్‌రావు క్రీడాకారులని అభినందించారు. మండలంలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సి.హెచ్.ఆదిత్య పాల్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్టు ప్రధానో పాధ్యాయులు కె.కోటేశ్వర రావు శనివారం తెలిపారు.

వైసిపి దిగజారుడు రాజకీయం : ఇంటూరి

కందుకూరు :ఓటర్ల జాబితాల విషయంలో,కందుకూరు నియోజకవర్గ వైసిపి నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛారి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి సానుభూతిపరుల ఓట్లు అధిక సంఖ్యలో తొలగించేందుకు వైసిపి నేతలు కుట్రకు తెరతీసారని ఆరోపించారు. ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలకు గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ ఉన్నారు.

ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి నివాళి

కందుకూరు :ఎంఎల్‌సి షేక్ షాబ్జి సంతాప సభ కందుకూరు డిఆర్‌ఆర్ విజ్ఞాన భవన్ లో శని వారం జరిగింది. జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కిలారి వెంక టేశ్వరరావు , జిల్లా కార్యదర్శి పొందూరు మురళీకష్ణ, సీనియర్ ముప్పరాజు కోటేశ్వరరావు ,ఐదు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తదితర నాయకులు షాబ్జికి నివాళి అర్పించారు.

పాడి రైతుల అభ్యున్నతికి కృషి

తోటపల్లిగూడూరు :రాష్ట్రంలో పాడి రైతుల అభ్యున్నతికి సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రాధాన్యతనిస్తున్నారని విజయ డెయిరీ మాజీ ఛైర్మన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పొట్లపొడి పశువైద్యశాలలో టిఎంఆర్ సంపూర్ణ దాణామత పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా సుధీర్ రెడ్డి హాజరయ్యారు. అయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివద్ధి కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి అనేక చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తం గా జగనన్న పాల వెల్లువ లబ్ధిదారులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేయడం జరిగిందని సుధీర్ రెడ్డి చెప్పారు. మిచౌంగ్ తుఫాన్ బాధిత గ్రామాలైన కొత్తపాలెం, పోట్లపూడిలకు చెందిన బాధిత పాడి రైతులకు పరిశుద్ధాణామతం పంపిణీ చేశారు. కోడూరు పశు వైద్యులు నరేష్, షఫీ ఇతర గ్రామాల రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నేత సుధీర్ రెడ్డి

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ లక్ష్మీనరసిం హస్వామి ఆలయాన్ని శనివారం హైకోర్టు న్యాయమూర్తి కె శ్రీనివాసరెడ్డి కుటుంభ సభ్యులతో కలిసి దర్శించు కున్నారు. న్యాయమూర్తి దంపతులకు ఆలయ అధికారులు మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన అర్చకులు విక్కిరాల నరసింహచార్యులు, గౌరీశం కర్ ప్రత్యేక పూజలు చేశారు. జడ్జీ దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పించడంపై ఆలయ అధికారులను జడ్జి అభినందించారు. ఆయన వెంట జిల్లా జడ్జి భారతి, ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు, ఎస్ఐ బాలమహేంద్రనాయక్ తదితరులు ఉన్నారు.

పూజలు నిర్వహిస్తున్న హైకోర్టు జడ్జి దంపతులు

'మాలకొండ' ఆదాయం 8,29,197

మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆదాయం రూ. 8,29,197వచ్చినట్లు ఆలయ ఈఓ కె.బి. శ్రీనివాసరావు తెలిపారు.

ఫీజు కట్టలేదని గెంటివేత
నర్సింగ్ కాలేజీ విద్యార్థినుల ఆందోళన

ప్రజాశక్తి-కావలి: కాలేజీ ఫీజులు కట్టలేదని విద్యార్థినులను కాలేజీ నుంచి గెంటివేసిన ఘటన శనివారం కావలి శ్రీ సాయి నర్సింగ్ కళాశాలలో చోటుచేసుకుంది. ప్రభుత్వం నుంచి వస్తున్న స్కాలర్ షిప్ వసూలు చేసుకుని ఆఖరి సంవత్సరం అడగనంగా రూ.50వేలు ఫీజు కట్టాలని యాజమాన్యం విద్యార్థినులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి ఎగ్జామ్ ఫీజు కూడా కట్టించుకోకుండా కాలేజీ నుంచి సుమారు30మందివిద్యార్థినిలను బయటికి పంపించేశారు. జనవరిలో ఎగ్జామ్స్ ఉన్నా ఎగ్జామ్ ఫీజు కడతామన్నా కట్టించుకోకుండా ఉన్న పళంగా బయటికి పంపించడంతో విద్యార్థినులు కాలేజీ ముందు నిరసన వ్యక్తం చేసి న్యాయం చేయాలని కోరారు. వీరందరూ వివిధ ప్రాంతాలైన శ్రీకాకుళం, హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాల నుంచి ఇక్కడ నర్సింగ్ కోర్స్ చదువుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే స్కాలర్ షిప్‌తో మాకు పనిలేదని కాలేజీ, హాస్టల్ ఫీజులు కడితేనే ఉండాలని, లేకుంటే ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని బయటకు తరిమేశారు. కాలేజీలో చేర్చుకునే ముందు ఒకరకంగా, ఇప్పుడు ఒకరకంగా చెప్పడంద్వారా తమను వేధిస్తున్నారని విద్యార్థినులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నఫళంగా మమ్మల్ని గెంటేస్తే తమపరిస్థితి ఏంటి?అని విద్యార్థులు ప్రశ్నించారు. సమాచారం తెలుసుకున్న అధికారులు యాజమాన్యంతో మాట్లాడి న్యాయం చేస్తామని విద్యార్థులకు తెలిపారు.తహశీల్దార్ మాధవ రెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ, ఏపీసీ నుంచి కార్యాలయ స్టాటిస్టికల్ ఆఫీసర్ శివకుమారీలు, యాజమాన్యంతో మాట్లాడి, విద్యార్థినుల నుంచి పరీక్ష ఫీజు కట్టించుకోవాలని, వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ గురించి ప్రభుత్వానికి తాము తెలియజేస్తామని అధికారులు యాజమాన్యానికి నచ్చచెప్పి, వెళ్లారు. అందుకు యాజమాన్యం అంగీకరించినట్టు అధికారులు తెలిపారు.

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న విద్యార్థినులు

సర్పంచులకు లేని ప్రాధాన్యత

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని ప్రతిపక్ష సర్పంచులు ఉన్న పంచాయతీలలో సర్పంచులకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని నెమలిదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర, పాలం గారి పల్లి సర్పంచి ముత్తారు వెంకటసుబ్బయ్యలు సమావేశంలో వాపోయారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతమరెడ్డి పద్మావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు వారి పరిధిలోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అందులో భాగంగా సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పి.సి. అల్లూరు రాజు మాట్లాడుతూ పార్లమెంటులో సమావేశాలు జరుగుతున్న సమయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం సబబు కాదని అధికారిగా ఉపాధి హామీ పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. టిడిపికి చెందిన సర్పంచులు మాట్లాడుతూ తమ పంచాయతీలలో అభివృద్ధి పనులకు, ప్రభుత్వ కార్యక్రమాలలో తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని కేవలం సంతకాల కోసం మాత్రమే తమను సంప్రదించి ఇతర కార్యక్రమాలకు పిలవకపోవడం సరైన పద్ధతి కాదని, అధికారులు ప్రతిపక్ష సర్పంచులను కలుపుకుపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, తహశీల్దార్ ఎంవికె సుధాకర్ బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి సాబ్జీ మృతికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎంఎల్‌సి సాబ్జీ మృతిపై సంతాపం

ప్రజాశక్తి-సీతారామపురం
పశ్చిమగోదావరి జిల్లా పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మతి పట్ల జిల్లా యుటిఎఫ్ కౌన్సిలర్ ఎడమ తిరుపతయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భోగ్యం శ్రీనివాసులు ,యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోడ్లవీటి వెంకటేశ్వర్లులు విచారం వ్యక్తం చేస్తూ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీగా నిరుద్యోగ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ మంచి గుర్తింపు పొందారన్నారు. అందులో భాగంగానే ఏలూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపి తిరిగి ప్రయాణం చేస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన మతి రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మతి పట్ల వారి కుటుంబానికి ప్రధాన సానుభూతిని తెలిపారు.

ప్రజాశక్తి కావలి- రూరల్
పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి మాల్యాద్రి, తెలిపారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై కష్ణమోహన్, బోగిశెట్టి కిష్టయ్య, కే.చెన్నయ్య, అంగన్‌వాడీ కార్మికులు కె రఘురావమ్మ, వజ్రమ్మ, సుభాషిణి, విజయలత, రాధిక, సుకన్య, సౌజన్య తులసితో పాటు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయం లో యుటిఎఫ్ ముద్దుబిడ్డ, ఉద్యమాల నేత మన పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ సంతాప సభ శోక తప్త హదయాల మధ్య జిల్లా కార్యదర్శి బి. శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు ,ఏ.ఎస్.పేట, మర్రిపాడు, అనంతసాగరం మండలాల ఉపాధ్యాయులు, యు.టి.ఎఫ్. కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివ ప్రసాద్ మాట్లాడారు.కార్యక్రమంలో ఆత్మకూరు, మర్రిపాడు, అనంతసాగరం, ఎఎస్‌పేట, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.60వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: నిత్యాఅన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో తన దాతత్వం నిరంతరాయంగా కొనసాగుతుంది. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇటీవల మతి చెందిన ఆరుగురు వ్యక్తుల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు తదితర కార్యక్రమాలకు ఒక్కొక్కరికి రూ.10 వేలు వంతున 6 మందికి మొత్తం రూ 60వేల రూపాయలు నగదు అందజేశారు.కార్యక్రమంలో ఐదో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహబూబ్ బాషా, సురా భాస్కర్ రెడ్డి, శివ కోటారెడ్డి పాల్గొని తమ వార్డు పరిధిలో మతి చెందిన పేదలకు నిత్య అన్నదాత శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి అందజేస్తున్న ఆర్థిక సహాయం ప్రస్తుతం వారికి ఎంతో ఉపయోగపడుతుందని కొని యాడారు. కార్యక్రమంలో కూరగాయల శీనయ్య, మెప్మా ఆర్పీలు రాహిష బేగం, మహబూబ్ జానీ, హాజీర, వెంకట రమణమ్మ, సుజాత, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి

ప్రజాశక్తి-కావలి: గుంటూరు జిల్లానరసరావుపేటలో ఈనెల 12వ తేదీ నుంచి జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 అథ్లెటిక్స్ హేమర్ త్రో విభాగంలో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మీనం నవదీప్ ద్వితీయ స్థానంలో రజిత పతకాన్ని సాధించాడు.ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభని నిర్వహించి కళాశాల ఫిజికల్ డైరెక్టర్,కూరపాటివెంకటేశ్వర్లను, నవదీప్ ను ఘనంగా అభినందించారు. పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ జీవన్ సార్‌ను కూడా కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మహారాష్ట్ర చంద్రపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు.కార్యక్రమంలో కళాశాల గౌరవ సలహాదారులు నందనవనం మధుసూదనరావు కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య డైరెక్టర్స్ పీవీఎస్.ప్రసాద్, ఎం. కొండయ్య, వి .కష్ణంరాజు వి.మల్లికార్జునరావు, కళాశాల ప్రిన్సిపల్ టీ.వీ లుకోధర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

కోవూరులో ఎంఎల్‌సి సాబ్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కావలిరూరల్ మండలం
చెన్నాయపాళెంలోని అంగన్‌వాడీ కేంద్రం
తలుపును పగులగొడుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసు ఎదుట వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 5వ రోజు దీక్షలు జయప్రదంగా జరిగాయి. ముం దుగా ఎంఎల్‌సి షేక్ సాబ్జీ చిత్రపటానికి జిల్లా సిఐటి అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా దీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల నుంచి వర్షంలో వెనుకడగు వేయకుండా మహిళలు తమ న్యాయమైన కోరికలు సాధనకు నెరవే ర్చుటకు రాష్ట్రవ్యాప్తంగా పోరు నడు స్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు లేదన్నారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ జిల్లా యూనియన్ నాయకులు ఏలూరు సుజాతమ్మ, ఎల్‌వి శేషమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, మారుబోయిన సుబ్బారావు, ఎస్.కె అప్రోజ్, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కావలిరూరల్‌లో: అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె పట్టణంలో భారీ నిర్వహించారు. కావలి రూరల్ అంగనవాడి టీచర్లు హెల్పర్లు న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె జరుగుతూ ఉంది. ఈ సమ్మె శనివారం ఐదవ రోజుకు చేరుకుంది. పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి బయలుదేరిన భారీ ప్రదర్శన ఉదయగిరి కూడలి, కోర్టు సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద నుండి తిరిగి మరల ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఆర్‌డిఒ ఆఫీసు వద్దకు చేరుకొని అక్కడ నాయకులు ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు.అంగనవాడి ఉద్యమాన్ని నీరు కార్చేందుకు సెంటర్లకు వేసి ఉన్న తాళాలు పగలగొట్టించి సచి వాలయ ఉద్యోగులు వాలంటీర్ల చేత తాళాలు పగలగొట్టించడం చాలా దుర్మా ర్గమైన విషయమన్నారు. ఆ కేంద్రాలలో నిత్యావసర వస్తువులు, రికార్డులు, ఇతర సామాన్లను భద్రపరచు కొని టీచర్లు హెల్పర్లు సమ్మెలో ఉన్నారని వాటిలో ఏ ఒక్క వస్తువు తగ్గిన ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల న్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కష్ణమోహన్, నాయకులు బి కృష్ణయ్య, చెన్నయ్య, రామూర్తి, కే రఘు రావమ్మ, వజ్రమ్మ, సుభాషిణి, విజయలత, గాయత్రి, సౌజన్య, రాధిక, సుకన్య, తులసితో పాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.
చెన్నయ్యపాలెం ఎస్‌సి సెంటర్ అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొడుతున్న సచివాలయ సిబ్బంది.

ప్రజాశక్తి- సీతారామపురం: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మూతికి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. మండల సిఐటియు నాయ కుడు కోడె రమణయ్య మాట్లాడారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన మాటను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే అమలు చేయాలని రోడ్డెక్కిన అంగన్‌వాడీ కార్య కర్తలు. శనివారం 5వ రోజు సిఐటియు ఆధ్వర్య ంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. భారత్ మజ్దూర్ సంఘ్ నాయకు రాలు షేక్ చాంద్ బేగం మద్దతు తెలిపి అంగన్వాడీల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షు రాలు ప్రమీల, కళ్యాణి నాయకులు రమాదేవి, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: అంగన్‌వాడీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు 5వ రోజు తమ సెంటర్లను మూసేసి నిం వధిక సమ్మెలో పాల్గొన్నారు. అనంత సాగరం ప్రాజెక్టు వద్ద అనంతసాగరం, మర్రిపాడు మండలాల లోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు కూర్చుని తమ నిరసనను తెలియజేశారు .అంగన్వాడీలకు సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘంమద్దతు ప్రకటించింది. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, వేము పెంచలయ్య, రహంతుల్లా, సునీత, సుబ్బమ్మ, వసుంధర, నూర్జహాన్ , భాగ్యమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు యూనియన్ నాయకురాలు రజియా ఆధ్వర్యంలో ఐదవ రోజు నిరసన వ్యక్తం చేశారు. తొలుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ సాబ్జీకి సంతాప సభ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాల యంలో హాజరవుతామని తెలిపారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 5వ రోజు ఇందుకూరుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఇందుకూరుపేట తహశీల్దార్ సుబ్బయ్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ముత్తు కూరు, టి పి గూడూరు, ఇందుకూరుపేట మండలాల సెక్టార్ లీడర్లు గీతాదేవి మస్తానమ్మ, శారద లు మాట్లాడారు. కార్యక్రమంలో గూడూరు మండల మధ్యాహ్న భోజన కార్మికులు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రేవతి, సీనమ్మ, సుభాషిణి, శారద, జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి మారుబోయిన రాజా , సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, వెన్నువేణు, కత్తిచిన్న తదితరులు పాల్గొని అంగన్వాడి సమ్మెకు మద్దతు తెలియజేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా సమ్మె ఆగేది లేదంటున్న అంగన్వాడీలు.. శనివారం పట్టణంలోనే అంగన్వాడీల నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. సమ్మె లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధాన కార్యదర్శి పి. రాధమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, కొండమూరి హజరత్తయ్య, గంటా లక్ష్మీపతి, డేవిడ్ రాజు, గద్దర్ బాబు, కె. రమణమ్మ, కామేశ్వరి, విజయలక్ష్మి, జమీల , విజయమ్మ, మస్తానమ్మ , పద్మా వతి, శ్రీదేవి, రుతమ్మ, వెంకటం మణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కిట్లు అందజేత

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఆడుదాం ఆంధ్ర కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి విచ్చేసి, మండలంలోని అన్ని గ్రామాలకు ఆడుదాం ఆంధ్ర కిట్లను నాయకులకు, అధికారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, జెడ్‌పి వైస్ చైర్మన్ జయలక్ష్మి, తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ నాగేంద్ర బాబు, అన్ని గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని కలిసిన ఎస్‌ఐ

ప్రజాశక్తి-వరికుంటపాడు: దుత్తలూరు పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఉదయగిరి నియోజక వర్గం సమన్వ య కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డిని శనివారం వరికుంటపాడు పోలీస్ స్టేషన్‌కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే సుమన్ మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేశారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.

హామీల అమలుకు సమ్మెబాట

ప్రజాశక్తి-నెల్లూరు
వైసిపి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఆశాలు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల ఓట్లు కోసం వారు అడగకుండానే ఆర్భాటంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు అధికంగా వేతనాలు పెంచి అందజేస్తామని, కార్పొరేషన్, మున్సిపల్ విభాగాల్లో గత కొన్ని ఏళ్ల కాలం నుంచి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ పర్మినెంట్ చేస్తామంటూ హామీల వర్షం కురిపించింది. వైసిపి నాయకుల మాటలను, చేసిన హామీలను నమ్మిన ఆశాలు, అంగన్‌వాడీలు, కార్పొరేషన్, మున్సిపల్ కార్మికులు ఓట్లు వేసి గెలిపించారు. అది , కారాన్ని చేజిక్కిం చుకున్న వైసిపి నాలుగున్నర ఏళ్లు పూర్తి అవుతున్నా చేసిన హామీలను విస్మరించింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాము అడగకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె బాట పట్టారు. అశాలు 36 గంటల పాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా, వంటావార్పు కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. క్రిస్మస్, సంక్రాంతి పండుగలు సమీపిస్తున్న తరుణంలో ఈ నెల 21వ తేదీ నుంచి మున్సిపల్ కార్మికులు తమ కోర్కెలను , ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేయాలని కోరుతూ నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు ప్రభుత్వానికి నోటీసులు అందజేశారు. అంగన్‌వాడీలు ప్రభుత్వానికి నోటీసులు అందజేసి దశల వారీగా పోరాటం చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరవధిక సమ్మె బాటపట్టారు. దీంతో ప్రభుత్వం అంగన్‌వాడీ యూనియన్ నాయకులతో పలు మార్లు చర్చలు నిర్వహించారు. ఈ చర్చలు సఫలం కాకపోవడం.. రాజకీయ ప్రతినిధులు అంగన్‌వాడీల పట్ల దురుసుగా మాట్లాడటంతో వారి ఆగ్రహం మరింత తీవ్రతరంగా మారిపోయింది. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం తన మొండి వైఖరి విడనాడకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారు. అశాలు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల ఆగ్రహం రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి కీడు చేస్తుందా.. లేక మేలు జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

వీక్షణం

అడుదాం ఆంధ్రకు 320 టీములు

ప్రజాశక్తి-కోవూరు
మండలంలో డిసెంబర్ 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి మొత్తం 16 సచివాలయాలకు సంబంధించి 320 టీములు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఈ ఆటలకు సంబంధించి ఫిజికల్ డైరెక్టర్ వెంకటరమణయ్య, ఎంఇఒ ప్రత్యేకంగా చర్చించారు.

యువగళం పాదయాత్ర ముగింపు విజయోత్సవ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కోవూరు
యువనేత టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విశాఖపట్నంలో 20న జరుగు విజయోత్సవ సభకు తరలి వెళ్లి జయ ప్రదం చేయాలని కోవూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం కోవూరు టీడీపీ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశములో మాట్లాడారు.కార్యక్రమంలో కోవూరు ఇంతా మల్లారెడ్డి,. చెముకుల చైతన్య, పి,వెంకటేశ్వర్లు, యాకసిరి వెంకట రమణమ్మ, జహంగీర్, అత్తి పల్లి శివారెడ్డి, చెంబెటి పెంచలయ్య, బాల రవి, హరి స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దినేష్‌రెడ్డి

వైసిపినేత రాంప్రసాద్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని దంపూరు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత చేవూరు రాంప్రసాద్ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరడం తనకు ఎంతో సంతప్తి గా ఉందన్నారు. తొలి నుంచి టీడీపీలో ఉంటూ పార్టీలో చురుగ్గా పని చేసిన అనుభవం ఉందన్నారు. కొన్ని కారణాల వల్ల వైసీపీ లో మొన్నటి వరకు కొనసాగానని పూర్తిగా పార్టీని విబేధించి టీడీపీ లో చేరడం తన అదష్టం అని అన్నారు. టీడీపీ విజయం కోసం పని చేయాలని చంద్రబాబు అన్నట్లు సమా చారం. పాత గూటికే చేరానని రాంప్రసాద్ అన్నారు. టీడీపీ . కోవూరు ఇన్‌ఛార్జి దినేష్ రెడ్డి నాయ కత్వంలోనే పని చేస్తానని తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని పార్లపల్లి రాళ్ల మిట్టనుండి గవళ్ల పాలెం వరకు రోడ్డు అధ్వానంగా తయారైన నేపథ్యంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఈ రూటులో పలుమార్లు పర్యటన చేశారు. ఈ సందర్భంగా వాహన రవాణా రాక పోకలకు సౌకర్యం కోసం ఎమ్మెల్యే దాతృ త్వంతో రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. ఎమ్మెల్యే కు ప్రజలు అభినందనలు తెలిపారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: గండిపాళెం పాఠశాల తరగతి గదులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని జెడ్‌పి కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో గళం విప్పారు. శనివారం నెల్లూరు జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షత జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని గండిపాళెం ప్రాథమిక పాఠశాల తరగతి గదులు కూలడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తరగతి గదులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా విద్య శాఖాధికారులను ఆదేశిం చారు.ఈ సందర్భంగా తాజుద్దీన్ ప్రభుత్వానికి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

బిసిలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-కావలి: రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బిసిలకు టిక్కెట్లు ఇవ్వకపోతే ఒంటరిగా అయినా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని బిసి నాయకులు అన్నారు. శనివారం స్థానిక "జర్నలిస్ట్ క్లబ్ "బీసీ నాయకులు ఏపి బిసి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బిసి రమణ, కావలి బిసి భవన్ వ్యవస్థాపక అధ్యక్షులు ద్రోణాదుల వెంకట్రావు , కావలి బిసి భవన్ అధ్యక్షులు గండికోట కష్ణయ్య, ఎం.ఎస్. గౌడ్,లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలోఎన్నికలువచ్చినప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ఈ విధానంలో జిల్లాల వ్యాప్తంగా చట్టసభలలో అడుగుపెట్టే ఆవశ్యకత ఉందని జిల్లాల వ్యాప్తంగా కమిటీలు వేసి మాస్టర్ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలుచేపట్ట బోతున్నామన్నారు.

చెర్లోయడవల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని చెర్లోయడవల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ప్రమీల మాదమాల ఎం.బి.బి.ఎస్ , ఎం.డి. యుఎస్ఎ వారి చే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని 2017వ సంవత్సరం నుండి ప్రతి మూడు నాలుగు నెలలకు ఒకసారి మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుంది. ఈ వైద్య శిబిరంలో సుమారు వందమందికి పైగా రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులను కూడా ఇవ్వడం జరిగింది. షుగర్, బి.పి వ్యాధిగ్రస్తులకు మూడు నెలలకు సరిపడా మందులను అందజేశారు. శిబిరానికి చెర్లోయడవల్లి ఫౌండేషన్ చైర్మన్ అల్లంపాటి వెంకట రాజేష్ , అంబటి రాధాకష్ణారెడ్డి, చెర్లోయడవల్లి సచివాలయ సిబ్బంది ఏ.ఎన్.ఎం.శంషాద్ బేగం, మాధురి, విలేజ్ పోలీస్ సుప్రజ, ఆశా వర్కర్ కాంతమ్మ సహాయ సహకారాలు అందించారు.

మహిళలు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: మహిళలు తమ స్వయం శక్తితో అభివద్ధి చెందుటకు తమ ట్రస్టు ద్వారా వృత్తి నైపుణ్య కోర్సులతో శిక్షణ అందిస్తున్నట్లు టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరు మండలం, శ్రీచైతన్య టెక్నో స్కూల్ సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వత్తి విద్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశాంత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్థికంగా అభివద్ధి చెందాలని ఉద్దేశంతో మెట్ట ప్రాంత మహిళలు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సు బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారికి నైపుణ్యం పెంపొందించే ప్రశాంత పత్రాలను అందజేశారు. నందమూరి తారక రామారావు నుంచి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే మహిళలకు పెద్దపీఠం వేశారని మరింతగా మహిళలు అభివద్ధి చెందాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-సీతారామపురం: అంగన్‌వాడీ విద్యార్థులకు సమీప ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేయుటను వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ మస్తాన్ వలికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ఫ్యాక్టో నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు అంగన్వాడి పిల్లలను ప్రాథమిక పాఠశాలలకు అటాచ్ చేస్తూ మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఇచ్చిన మౌఖిక ఆదేశాలను వెనక్కు తీసుకోవాలని కోరామన్నారు. అంగన్వాడి విద్యార్థులకు భోజనం సరఫరా చేయడానికి నిర్వహణ వాళ్లు సుముఖంగా లేరని, మండల పరిస్థితులను అవగాహన చేసుకుని ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన సరఫరా బాధ్యతలు నుండి తప్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు భోగ్యం శ్రీనివాసులు, అప్పన ఏడుకొండలు, ఎడమ తిరుపతయ్య, గొడ్ల వీటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బోగోలు మండల ఎంఆర్పిఎస్ ఇన్‌ఛార్జ్ మహేష్ పేర్కొన్నారు. బోగోల్ లో జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ18 వ తేదీన సోమవారం నెల్లూరు లోని డా, బీఆర్ ,అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరుగుతుందని తెలిపారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేప థ్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ శనివారం 17వ వార్డు పరి ధిలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయనున్నట్లు సర్దార్ తెలియజేశారు.

చెరువుకు బహిరంగ వేలంపాట

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలంలోని **పాతవెల్లంటి** గ్రామ పంచాయితీకి సంబంధించిన **నేరేల చెరువు** మరియు **బ్రాహ్మణ చెరువుకు** సంబంధించి **ఫసలీ నెం.1433** చేపలు పట్టుకునే హక్కుకై వేలంపాట జరుగును. **తే20-12-2023 ది** అనగా బుధవారం **ఉదయం 11 గంటలకు వెల్లంటి** గ్రామ సచివాలయం నందు నిర్వహించబడునని తెలియజేయడమైనది. సదరు వేలంపాటకు మండల విస్తరణ అధికారి పాల్గొని అధ్యక్షత వహించబడును. కావున ఈ వేలంపాటలో పాల్గొనే వారు ఎవ్వరైనా పంచాయితీ వారు నిర్ణయించిన రుసుమును చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును.

ఇట్లు
పాత వెల్లంటి గ్రామ పంచాయితీ
ఫోన్ నెంబర్స్: **89195 63763, 94910 79827**

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 411 / 2017
కిలారి వెంకట సుబ్బమ్మ - వాది
-Vs-
కిలారి అనిత
మరియు వగైరాలు - ప్రతివాదులు
To,
D3- **కిలారి శ్రీనాథ్,** S/o లేట్ **వెంకటేశ్వర్లు,**
R/o పున్నేవారిపాలెం గ్రామం, చేజర్ల మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,
పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీకోరి మీ మీద వాది దావా దాఖలు చేసియుండుటవలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారాగానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందు లకు **తే19-12-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పైకోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొన వలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కానియెడల మీ పరోక్షమందు పై దావాను తీర్మానించెదరు.
వాయిదా: **19-12-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
వాది తరపు అడ్వకేట్లు, కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 299 / 2022
M/s. Canara Bank,
A.K.Nagar Branch, Vedayapalem, Nellore.
Rep. by its Chief Manager, Nellore Town, SPSR Nellore District. - Plaintiff
Vs
Shaik Masthan - Defendant
Notice to Defendant
Shaik Masthan,
S/o Late **Meera Saheb Shaik,**
D.No.26-13-613, Opp. Railwaygate,
Uppukatta Street, B.V.Nagar,
Nellore-524004.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంకులోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే 18-12-2023 దిన** వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

II SCC
Before the Motor Accident Claims Tribubal at Chennai
O.P.No. 576 / 2023
1. **Sk.Shabeena**
2. **Sk. Rizvaan**
3. **Shaik Riyana** (Minor) rep by her mother & **N.F. Sk. Shabeena**
4. **Jareena Begam** - Petitioners
Vs
1. **Shaik Karimulla**
2. **Shriram General Insurance, Co. Ltd.,** - Respondents
Notice to 1st Respondent
Shaik Karimulla,
H.No.1/2/392, Indira Nagar, Gudur,
Nellore, Andhra Pradesh-524101.
Sir,
Please take Notice that the above OP.No.576/2023 is posted for your appearance on **08-03-2024** at about 10.30 A.M. Please be present before the above said Court on that day, failing which the matter will be decided in your absence.for your appearance, appear in person or through your pleader, failing which the matter will be decided in your absence.
R.DHAYALAN, B.A., B.L.,
Counsel for Petitioner